7.4.1995 శుక్రవారం 12 పేజీలు సంపుటి:67 సంచిక:14 విడిప్రతి:రూ.2.00లు Phone: 27354 Regd. No. HNL 48





అధీకృత విక్రేతలు
శ్రీ రాజ్యలక్ష్మి ఇంజినీరింగ్ కార్పొరేషన్
J.V.R. బిల్డింగ్స్, గాంధీబొమ్మ వద్ద, నెల్లూరు. ఫోన్: 24665 (O) 26637 (R)


# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు    జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# వదిన గుప్పెట్లో అన్న విలవిల!

తెలుగుదేశం పార్టీలో లక్ష్మీపార్వతి పెత్తనం అనుకొనే పరిధి

> పార్టీ పై లక్ష్మీ పార్వతి పట్టు బిగుసుకొని ఎన్టీఆర్ ఏమీ చేయలేని నిస్సహాయుడై పోతున్నారు!

నాటకం చాలా త్వరగా క్లైమాక్స్‌కు చేరుకొంటున్నది. అధికార గాఢ పరిష్వంగన సుఖమను భవించడానికి ఒక్క క్షణం కూడా ఓపిక పట్టలేని అసహన భావంతో, విరహ తాపంతో పరితపించి పోతున్నారామె. ఆమె తొందరపాటు, ఆమె ప్రవర్తన తీరు చూస్తున్న రాజకీయ వాదులు విస్తుపోతున్నారు. తెలుగుదేశం పార్టీని, ప్రభుత్వాన్ని తన పైట చెంగుకు ముడివేసుకొని, ఎన్టీరామారావును గుప్పెట్లో పెట్టి బిగించి, సర్వం తానే అయ్యి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి పేరుకే; రామారావు గారు ఆ కుర్చీలో కూర్చుని చేస్తున్నది చాలా కొంచెం. చాలా విషయాలలో ఆయన నిస్సహాయులై పోయారు. స్వతంత్రించి ఒక్క ఫైలు పై సంతకం పెట్టడం ఆయన కలిని కావడం లేదు. ఒక్క రాజకీయ సమావేశాన్ని ఆయన స్వయంగా నిర్వహించ లేకున్నారు. ప్రభుత్వాధికారి కాని, పార్టీలో కీలక వ్యక్తులు కాని ఎన్టీఆర్‌ను వ్యక్తిగతంగా కలవడం దుర్లభమై పోయింది. పడకటింట్లో ఆమె; సెక్రటేరియట్‌లో ఆమె; హెలికాప్టర్‌లో ఆమె; పొరుగు రాష్ట్రం వెళ్లినా ఆమే. ఒక్క క్షణం వదలి పెట్టడం లేదు. ఆమె అనుమతి లేనిదే ఎంతటి కొమ్ములు తిరిగిన నాయకుడైనా ఎన్టీఆర్‌ను కలువలేరు: ఆమె తన సమక్షంలో లేనిదే ఎంతటి స్వల్ప విషయంలోనైనా ఎన్టీఆర్ స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. ప్రతి ఫైలూ ఆమె అనుమతించిన తర్వాత ముఖ్యమంత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లాలి. ఆమె క్రీగంటితో సైగ చేస్తేనే ఎటువంటి సమావేశమైనా ప్రారంభం కావాలి. వదిన గారి గుప్పెట్లో చిక్కి తమ అన్నగారు విలవిల లాడుతున్న దృశ్యం చూసి తెలుగు తమ్ముళ్లెవరూ ఓర్వలేక పోతున్నారు. కాని అన్నని ఎదురు నిల్చి ప్రశ్నించే సాహసం ఎవరికీ లేదు. ఎవరైనా ధైర్యం చేసి, చొరవ చూపి, ఆమె ప్రస్తావన తెలొతే ఎన్టీఆర్ మండి పడుతున్నారు. ఆమె మీద ఈగవాలినా సహించే స్థితిలో లేరు ఆయన.

ఎన్టీఆర్ నిమిత్త మాత్రుడని, ప్రభుత్వ పగ్గాలు తన చేతిలో వున్నాయని పార్టీలోని వారందరికీ నిరూపించడానికి శ్రీమతి లక్ష్మీపార్వతి చాలా ఆతృత ప్రదర్శిస్తున్నారు. అధికారం కోసం ఆమె ఎందుకంత తొందర పడుతున్నారో.

కొరవ 7 పేజీలో





ఫోన్: Clinic:26892    ఫోన్: Resi: 28579

## డయాబిటిస్ క్లినిక్

16/162, పొగతోట, నెల్లూరు




నెల్లూరు నడిబొడ్డులో శాస్త్రీయ పద్ధతిలో అధునాతనమైన
పరికరములతో వైద్య సేవలందిస్తున్న మా సంస్థ

### 6.4.1995 దశమ వార్షికోత్సవం

నన్ను, నా సంస్థను అభిమానించి, ఆదరించిన
పేషంట్లకు, డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు

మధుమేహా, చక్కెర వ్యాధి, షుగర్ ఏ పేరుతో పిలిచినా ఈ వ్యాధి ఈరోజుల్లో ఎంతో మందిని పీడిస్తూ, కృంగదీస్తున్న వ్యాధి. ఈ వ్యాధిని నిరోధించటం బ్రహ్మాండం కూడా కాదు. కానీ దీనిని అదుపు చేసి మానవ శరీరంలోని మెదడు, గుండె, మూత్రపిండములు, కాలేయము, కళ్లను కాపాడి దీర్ఘాయుష్షును పెంపొందించుటకు వెంటనే చికిత్స పొందండి


డా. ఎస్. సత్యనారాయణమూర్తి

**ప్రత్యేక సదుపాయములు**

E.C.G. * Doppler రక్త ప్రసార పరీక్ష అన్ని రకముల రక్త పరీక్షలు * In Patients కు విశాలమైన గదులు మరియు జనరల్ వార్డు, క్యాంటీన్ సదుపాయము * మధుమేహవ్యాధి అదుపులో వున్నదో లేదో తెలిసికొను HOAIC అను క్రొత్త పరీక్ష * ప్రతి 2 వ మరియు 4వ ఆదివారము ప్రముఖ గుండె వైద్య నిపుణులు

డా. ఎమ్. విజయకుమార్,
అపోలో హాస్పిటల్, మద్రాసు గారితో
సంప్రదించు అవకాశము

# హర్షద్ మెహతా ఆదాయ పన్ను బాకీ 5 వేల కోట్లు!

చరిత్రలో కనీ వినీ ఎరుగని స్టాక్ మార్కెట్ కుంభకోణాన్ని సృష్టించిన పెద్ద బ్రోకర్ హర్షద్ మెహతా 5300 కోట్ల రూపాయలు ఆదాయపు

## ఆస్తులు 3 వేల కోట్లపై మాటే!

పన్ను బాకీ పడ్డాడని ఇన్‌కంట్యాక్స్ శాఖ నోటీసు జారీ చేసింది. ఆ శాఖ పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎప్పుడూ ఇంత పెద్ద మొత్తం బాకీ వసూలుకు సిద్ధం కాలేదు; ఇక కాబోదు కూడా!!

రెండేళ్ల క్రితం హర్షద్ మెహతా పై ప్రాథమికంగా జరిపిన దర్యాప్తులో ఆదాయం పన్ను బాకీ 1300 కోట్లన్న తెల్చి వుంచినారు. ఆ తర్వాత ఒక్కొక్క పైసా క్షుణ్ణంగా పరిశోధించి చూస్తే - మరొక 4 వేల కోట్లు; రావలసి వుందని తెలింది.

ఇందులో హర్షద్ మెహతా వ్యక్తిగతంగా 2585 కోట్లు; ఆయన భార్య జ్యోతి మెహతా 519 కోట్లు; తమ్ముడు అశ్విన్ మెహతా 564 కోట్లు, వారి కంపెనీయైన గ్రోమోర్ 211 కోట్లు ఆదాయం పన్ను కట్టాలని తేల్చారు. ఆ మొత్తం విలువ 3899 కోట్లు; దీనికి పాత బాకీ 1300 కోట్లు కల్పితే 5179 కోట్లు అవుతుంది.

బొంబాయిలో, షేర్ల కుంభకోణం పై దర్యాప్తు జరుపుతున్న స్పెషల్ కోర్టు ఆధీనంలో మెహతాలకు సంబంధించి దాదాపు 3 వేల కోట్ల విలువైన ఆస్తులున్నాయి. ఇన్‌కంట్యాక్స్ డిపార్టుమెంట్ వీటన్నింటినీ జప్తు చేయబోతున్నది.

ప్రపంచ చరిత్రలోనే మోసంగా

కొరవ 7 పేజీలో



నెల్లూరు రైల్వే వినియోగదారుల సంఘం రైల్వే స్టేషన్‌లో ఒక చలివేంద్రను ప్రారంభించింది; ఆ సందర్భంగా మాట్లాడుతున్న సంఘం సభ్యుడు అన్నమూరి వెంకటేశ్వర రావు

# మన్మోహనజాలంలో ఆదాయమే కాదు - అప్పూ రెట్టింపైంది!

వర్తమాన భారత దేశ ఆర్థిక చరిత్రను ఒక పుస్తక రూపంలో ప్రచురించ దలిస్తే, అందులోని ప్రతి పేజీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ప్రస్తావించక తప్పదు. ఆయన ఆర్థిక మంత్రిత్వ నిర్వహణే ఒక చరిత్ర సృష్టిగా పరిగణించాలి. 20 శతాబ్దపు చివరి మజిలీలో, అప్పుడుభారం తడిసి మోపెడై, జవ సత్వాలుడిగి, చతికల బడి వుంటిన దేశ ఆర్థిక వ్యవస్థకు - జవము, జీవము సంతరింపజేసి, కొత్త



ఉత్సాహం రంగరింప జేసి 21 శతాబ్దంలోకి ఉరుకులు, పరుగుల మీద నడిపిస్తున్న మహా మేధావి మన్మోహన్ సింగ్ వరుసగా పార్లమెంటుకు ఐదు బడ్జెట్‌లు సమర్పించిన ఆర్థిక మంత్రి ఆయనే. మధ్యలో బ్రేక్ లేకుండా ఇంత సుదీర్ఘ కాలం మరెవ్వరూ ఈ పదవిలో వుంతే లేదు; వుండలేదు కూడా! ఈ సందర్భంలో ఆయన సంస్కరణల వల్ల దేశానికి జరిగిన మేలెంత, కీడెంత అని పరామర్శించు కొంటే - వెలుగు నీడల వలె రెండూ కన్పిస్తున్నాయి. నాణానికి బొమ్మ, బొరుసు రెండూ వుండక తప్పవు కదా!

మన్మోహన్ సింగ్ సాధించిన తొలి విజయం - విదేశీ మారక ద్రవ్య సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడం. 1991 జూన్‌లో ఆయన పదవి చేపట్టిన నాటికి కేవలం 200 మిలియన్ అమెరికన్ల డాలర్ల (దాదాపు 600 కోట్ల రూపాయలు) విదేశీ మారక ద్రవ్యం మాత్రమే నిల్వ వుండింది. అది దేశం దిగుమతి అవసరాలకు పదిహేను రోజులకు మించి చాలదు. ఇప్పుడు ఇదే ఖాతాలో ఆ నిల్వ 20 మిలియన్ డాలర్లు (62 వేల కోట్లు). అది మెరుగైన పెరుగుదలకు

సమానం. ఆర్థిక మంత్రి సమర్థతకు ప్రబల చిహ్నమిది పెరుగుదల.

విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెంచడంతో పాటు, దేశం పేరు ప్రతిష్టలను అత్యద్భుతంగా పెంచారాయన. ప్రపంచంలోని ప్రతి అభివృద్ధి చెందిన దేశమూ ఇప్పుడు ఇండియాతో వ్యాపారం చేయడానికి, ఇండియాలో పరిశ్రమలు స్థాపించడానికి ఉత్సాహం చూపుతున్నాయి.

మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల వల్ల ప్రజలకు ప్రత్యక్షంగా కన్పించే ప్రయోజనం - షేర్ ఇండెక్స్ అభివృద్ధి 1991 లో 1600 పాయింట్ల దగ్గర వుండిన బొంబాయి షేర్ ఇండెక్స్ ఇప్పుడు 3300 పాయింట్ల దగ్గర తిరుగాడుతున్నది. దీనివల్ల పరిశ్రమల షేర్లకు రెట్టింపు విలువ సంతరింప బడింది. ప్రజలు పరిశ్రమలలో లక్షా 50 వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు.

ఈ మార్పులన్నింటి వల్లా భారతీయ పరిశ్రమలు ఈ రోజు అంతర్జాతీయ మార్కెట్‌లో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే సామర్థ్యం సంతరించుకున్నాయి. ఒక క్రమ పద్ధతిన కస్టమ్స్, ఎక్సైజ్ సుంకాలు తగ్గించడం వల్ల ఇవి ఎంతో లాభపడ్డాయి.

పైన చెప్పినవన్నీ మన్మోహన్ సింగ్ వల్ల దేశానికి జరిగిన ప్రయోజనాలు. అదే సమయంలో ఆయన విధానాలు దేశానికి కొంత నష్టాన్ని కల్గించాయి. వాటిలో ప్రధానమైనది - అప్పుల భారం. 1991 లో దేశ అంతర్గత ఋణ భారం లక్షా 54 వేల కోట్లు అయితే, 1995 నాటికి అది 3 లక్షలా 8 వేల కోట్లకు పెరిగింది. అప్పుడు ప్రభుత్వం సగటున

## ఐదేళ్ల గారడిలో లాభ, నష్టాలు!

7.4 శాతం వడ్డీ చెల్లిస్తుంటే, ఇప్పుడు 9 శాతం చెల్లించ వలసిన దుస్థితి ఏర్పడింది. దీనివల్ల ప్రభుత్వ ఆదాయంలో 30 శాతం పైగా వడ్డీ చెల్లింపులకే సరిపోతున్నది. 19991 లో ఇది 20 శాతం మాత్రమే.

ఆస్తి, అప్పుల విషయంలోనూ ఈ మధ్య కాలంలో దేశం చాలా నష్టపోయింది. 1991 లో దేశం బ్యాలెన్స్ షీటులో ఆస్తుల విలువ 2 లక్షలా 37 వేల కోట్లు; అప్పుల మొత్తం 3 లక్షలా

కొరవ 7 పేజీలో

PHONE: 27788

MODERN SCHOOL

Recognised by the Govt. of A.P.
SARASWATHI NAGAR, NELLORE - 524 002

THE TELUGU NEW YEAR 'YUVA'
HAD ARRIVED
AS A HARBINGER OF GOOD TIMES
FOR TELUGU YOUTH
AS BORN TELUGUS WE GREET
ONE AND ALL

WE WELCOME YOU
TO JOIN THE ELITE
GROUP OF MODERN SCHOOL

AN ENGLISH MEDIUM SCHOOL
WITH A DIFFERENCE



ADMISSIONS COMMENCED

పరీక్షలైపొయ్యాయా?

ఇంగ్లీషు నేర్చుకుంటారా?

Summer Classes Start Soon

VIIth క్లాస్ నుండి M.A., M.Sc., B.Tech., etc

LAYOLA COLLEGE బసోటాకెక్స్ ఎదురుగా

ఎ.ఆర్.సి. సెంటర్, నెల్లూరు - 3. Phone:29292

శుభాకాంక్షలు

25 సంవత్సరాలుగా హోటల్ రంగంలో వుంటూ అత్యున్నత శిఖరాల నధిరోహించిన

శ్రీ గ్రోను గోపాలయ్య గారికి

రజతోత్సవ సందర్భంలో హృదయ పూర్వక శుభాకాంక్షలు

నూనె సాయినాథ్, నెల్లూరు. ఫోన్స్: 26348, 26839

# సంస్మరణ

ఎందరికో విద్యాదానం చేసిన వారు

మా కుటుంబ పెద్ద, మా అభివృద్ధికి కారకులు

నెల్లూరు వి.ఆర్.కాలేజి రిటైర్డ్ మ్యాథ్స్ లెక్చరర్, ప్రిన్సిపాల్



# కె. సుందరరామిరెడ్డి గారు

స్వర్గస్తులై 7.4.95 తేదికి సంవత్సరం నిండింది

వారిని సంస్మరిస్తూ

**విమలమ్మ**, భార్య

డా. కె. శ్రీలత - డా. డేగా వెంకట్రామరెడ్డి
కుమార్తె - అల్లుడు

కె. శ్రీధర్‌రెడ్డి - సౌదామిని
కుమారుడు - కోడలు

శ్రావ్య, ఆకాష్, లక్ష్మీ - కృష

# నెల్లూరులో మీ పేరు నిలుస్తుంది చిరకాలం - నిరుద్యోగులకు మీ సాయం నిరుపమానం!



మాకు అత్యంత ఆప్తుడు
మాకెంతో ప్రీతిపాత్రుడు
మా అందరికీ ప్రేమాస్పదుడు

## పెళ్లకూరు రామచంద్రారెడ్డి గారు

ఇఫ్కో ఛేర్మన్‌గా రెండవసారి
ప్రమాణ స్వీకారం చేసిన
శుభసందర్భంలో

మా హార్దిక శుభాభినందనలు తెలియజేస్తున్నాము!



తనకు దైవతుల్యుడైన ప్రధానమంత్రి
శ్రీ పి.వి. నరసింహారావు గారి ఆశీస్సులతో
నెల్లూరు జిల్లాలో స్థాపించ బోతున్న

## ఇఫ్కో యూరియా ఫ్యాక్టరీ

జిల్లా రైతాంగానికి కల్పతరువుగా
నిరుద్యోగ యువతరానికి జీవనోపాధి చూపే కామధేనువుగా
పారిశ్రామికాభివృద్ధికి పునాదిగా

వుపకరిస్తుందని మా విశ్వాసం
జిల్లాలో తన పేరును చిరకాలం శాశ్వతంగా
నిలిపే ఈ బృహత్ పథకం అమలులో ఆ
భగవంతుడు ఆయనకు అండదండలందించాలని మా విన్నపం!


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,